చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'





# కర్ణుడికి కజిన్ బ్రదర్

## సామాజిక సేవలో అతనొక సామ్రాట్

## మానవత్వానికి కేరాఫ్ అడ్రస్ మైనంపల్లి హనుమంతరావు



ప్రత్యేక సంచిక

మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

www.Sandeshtv.in SANDESH PLUS

# మనిషి నిప్పు... మనసు వెన్న

రాజకీయం కొందరికి వ్యాపకం. మరి కొందరికి వారసత్వం. ఇంకొందరికి అది నాలుగు రాళ్లు వెనకేసుకునేందుకు ఎంచుకునే మార్గం. చాలా కొద్ది మంది మాత్రం రాజకీయం ప్రజల గుండెల్లో నిలిచిపోడానికి దొరికిన భాగ్యం అనుకుంటారు. అటువంటి అరుదైన నేతలు తగ్గిపోతోన్న కాలమిది. ఇటువంటి రోజుల్లోనూ రాజకీయాలను ప్రజాక్షేమం కోసం వాడుకోవాలనే తపనకలిగిన కొద్ది మంది నేతలున్నారు. వారిలో ఒకరు మైనంపల్లి హనుమంతరావు. చాలా మంది రాజకీయాల్లోకి రాగానే ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాం అని స్టాక్ డైలాగ్ ఒకటి వదులుతారు. తమకి ఓటేసి గెలిపిస్తే హాయిగా ప్రజాసేవ చేసుకుంటామని కూడా చెబుతారు.



ఎన్నికల్లో ఓడితే మాత్రం ఆ నేతలు తర్వాతి ఎన్నికల వరకు ప్రజల దరిదాపుల్లోకి కూడా రారు. కానీ మైనంపల్లి హనుమంతరావు రూటే వేరు. ఆయన ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని ఏనాడూ గొప్పలు చెప్పలేదు. అసలు



ఆయన రాజకీయాల్లోకి రావడానికి కొన్నేళ్ల క్రితం నుంచే ప్రజాసేవను ఒక వృత్తిగా పెట్టుకున్నారు. తనకు చేతనైన సాయం చేయడాన్ని దినచర్యగా మలుచుకున్నారు. అడిగిన వారికి అడగని వారికి అవసరాలను బట్టి ఆదుకుంటూ వచ్చారు. సామాజిక సేవలో ఆయన దూకుడు చూసి ప్రజల్లో ఆయనకున్న ఆదరణ చూసి రాజకీయ పార్టీలే ఆయన్ను రాజకీయాల్లోకి ఆహ్వానించాయని నాకనిపిస్తుంది. ఎందుకంటే ఏ పార్టీలోనూ చేరడానికి ఆయన తనంత తానుగా ప్రయత్నించలేదు. జనంలో పలుకుబడి ఉన్నవారిని రాజకీయ పార్టీలు గుర్తిస్తాయి. వారిని ఎన్నికల బరిలో నిలబెట్టడానికి ప్రయత్నిస్తాయి. అలా పార్టీల పిలుపు మేరకు ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. ఎన్నికల్లో గెలిచినా..ఓడినా రెండూ ఒకటే ఆయనకు. ఎందుకంటే గెలిచినా..ఓడినా ఆయన ప్రజలతోనే మమేకం అవుతూ వస్తున్నారు. గెలిచి చట్టసభలో అడుగు పెడితే ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధిస్తారు. ఓడిపోతే ప్రజా సమస్యలపై ప్రభుత్వాలతో పోరాటాలు చేశారు.



గెలిచినా ఓడినా జనంలోనే ఉంటూ వచ్చారు. అందుకే మైనంపల్లి జనం మెచ్చిన మనిషంటాను నేను. ఆయన సామాజిక సేవలను మొదట్నుంచీ గమనిస్తున్నాను. ఆయన రాజకీయ ప్రస్థానాన్నీ నిశితంగా గమనిస్తూనే ఉన్నాను. సీనియర్ పాత్రికేయుడిగా నాకేమనిపిస్తుందంటే తమ కోసం పనిచేసేనేతలను జనం తమలోనే దాచుకుంటారు. అలా జనం గుండెల్లో చోటు సంపాదించుకున్న మంచి నేతల్లో మైనంపల్లి కూడా ఒకరు. కాకపోతే ఆయనకు పొగడ్తలు గిట్టవు. వాటికెప్పుడూ దూరంగా ఉంటారు. మంచి పనిచేస్తే శత్రువును కూడా మెచ్చుకుని అందలం ఎక్కిస్తారు.తప్పు చేస్తే తన వాడే అయినా మందలించి మరోసారి తప్పు పునరావృతం అయితే క్షమించేది లేదని వార్నింగ్ ఇస్తారు. అంతే కాదు రాజకీయ నేతల్లో మచ్చుకు కూడా కనిపించని లక్షణం క్రమశిక్షణ. కానీ మైనంపల్లి హనుమంతరావు మాత్రం క్రమశిక్షణకు ప్రాణం ఇచ్చేస్తారు. తాను క్రమశిక్షణతో మెలగడమే కాకుండా తన చుట్టూరా ఉన్నవారు కూడా క్రమశిక్షణతో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు. క్రమశిక్షణ పాటించని వారిని దారికి తెచ్చే ప్రయత్నం చేస్తారు. కొందరికి రాజకీయ మకిలి అంటనే అంటదు. తామరాకు మీద నీటిబొట్టులా ముత్యంలా ఉండిపోతారు కొందరు. మైనంపల్లి ఆ కోవకే చెందుతారు.

రాజకీయ ప్రస్థానంలో మైనంపల్లి తెలుగుదేశం, బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీ లలో పనిచేశారు. ఏ పార్టీలో ఉన్నా ఆయన లక్ష్యం మాత్రం ప్రజాసమస్యల పరిష్కారమే. ఏ పార్టీలో ఉన్నా ఆయా పార్టీలు గీసిన గీతను జవదాటని క్రమశిక్షణ ఆయన్ను చాలా మంది రాజకీయ నేతలకు భిన్నంగా నిలబెట్టిందని చెప్పచ్చు. సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా వెళ్తారు. ఎంతటి పోరాటానికైనా నడుం బిగిస్తారు. ఈవిషయంలో ఆయన చాలా కఠినంగా కనిపిస్తారు. మనసులో మాత్రం ఆయన సున్నిత మనస్కుడు. అనుక్షణం ప్రజల కోసం పరితపించే మనస్తత్వం. అవినీతి ఆరోపణలు అంటని నిప్పులాంటి నిజాయితీ ఆయన సొంతం. ఇంత వరకు ఆయనపై ఎలాంటి అవినీతి ఆరోపణ రాలేదు. ప్రజలు కష్టాల్లో ఉంటే చాలు ఆయన కరిగిపోతారు. సాయం అందిస్తారు. ఈ రెండూ చూసిన తర్వాత ఆయన గురించి చెప్పాలంటే ఒకటే చెబుతాను. ఆయన మనిషి నిప్పు. మనసు వెన్న.



**అనిల్ కుమార్ కుంట....**

**సందేశ్ మీడియా...**

# మానవత్వానికి కేరాఫ్ అడ్రస్

# మైనంపల్లి హనుమంతరావు



తల్లి
దండ్రులకు
మంచి కొడుకు.
పిల్లలకు మంచి తండ్రిలా .
కుటుంబంలో మంచి సభ్యుడి .సమాజంలో మనసున్న
మనిషి. సింపుల్ గా చెప్పాలంటే మానవత్వానికి
ఆయనే కేరాఫ్ అడ్రస్. ఆయనే మైనంపల్లి హనుమంతరావు.
మైనంపల్లి అంటే కేవలం రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన
నాయకుడు మాత్రమే కాదు. ఒక సారి ఎమ్మెల్సీగా
వ్యవహరించిన నేత మాత్రమే కాదు. అంతకు మించి చాలా
ఉన్నాయి. ఆ మాటకొస్తే అసలు ఆయన రాజకీయాల్లోకి
రావడానికి చాలా ఏళ్ల ముందు నుంచే ఆయన
సమాజంలో ఒక మంచి మనిషిగా పేరుగడించారు.







ఒక్కొక్కరికీ ఒక్కో లక్ష్యం ఉంటుంది. కొందరికి కోట్లకు పడగలెత్తాలని ఆశ ఉంటుంది. ఆ లక్ష్యాన్ని సాధించుకోడానికి శ్రమిస్తారు. ఇంకొందరికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఉంటుంది. దానికోసం వారు తమకు నచ్చిన రంగంలో రాణించేందుకు కృషి చేస్తారు. మైనంపల్లి హనుమంతరావుకు కూడా ఓ లక్ష్యం ఉంది. అదేంటంటే తన చుట్టూరా ఉన్న సమాజంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తక్షణమే ఆదుకుంటూ జీవితం



గడిపేయాలన్నది మైనంపల్లి హనుమంతరావు ఆకాంక్ష. దాన్ని కేవలం మనసులోనే ఉంచుకుని ఊరుకోలేదాయన. దాన్ని నిజం చేసుకోడానికి ఊహ తెలిసినప్పటినుంచీ నిజాయితీగా  పాటు పడుతూనే ఉన్నారు. తాను సంపాదించే ప్రతీ వంద రూపాయాల్లో ఎంతో కొంత సాటి మనిషికి సాయం చేయడానికి వినియోగించడాన్ని ఆయన ఎంతో ఆనందంగా  భావిస్తారు.

కొందరుంటారు. తమని ఎవరైనా అడిగితే కొంత సాయం చేస్తారు. లేదా నా వల్ల కాదని చేతులెత్తేస్తారు. మైనంపల్లి తరహాయే వేరు. ఆయన్ను ఎవరూ అడగాల్సిన అవసరం లేదు. తాను నడిచే దారిలో..తన జీవన ప్రస్థానంలో చుట్టూరా ఉన్న మనుషుల్లో ఎవరైనా ఏదైనా సమస్యతో ఉన్నట్లు కనపడితే చాలు.. ఆయనే వెళ్లి వారి కష్టం తెలుసుకుని వారి కన్నీరు తుడిచి తనకు చేతనైన సాయం చేసేస్తారు.













ఈ క్రమంలో ఆయనకు ఒక ప్రాంతం అంటూ లేదు. నిజామాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజగిరి జిల్లాల్లో మైనంపల్లి పేరు చెబితే చాలు వేలాది హృదయాలు ఆప్యాయంగా స్పందిస్తాయి. ప్రేమగా పలకరిస్తాయి. ఎందుకుంటే మైనంపల్లి హనుమంతరావు చేసే సామాజిక సేవలు ఈ అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించి ఉన్నాయి. అం దుకే ఈ మూడు జిల్లాల్లో ఆయన ఎక్కడికి వెళ్లినా ఆయ న్ను అక్కడి వారు తమ వాడిగానే భావిస్తారు. తమ గుండె ల్లో దాచుకుంటారు. ఇంతలా ప్రజల మనసులను గెలుచు కోవడానికి కారణం ఏంటి? ఆయన ఏం చేశారు? అన్నవి తెలుసుకోవాలంటే సగటు మనిషి గుండెను తడిమి చూడాలంతే.

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# మూడు దశాబ్దాల సామాజిక సేవా ప్రస్థానం

సామాజిక సేవను ఒక వ్యాపకంగా ఎంచుకుని 30ఏళ్లు దాటేసింది. సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న తలంపు రాగానే దాన్నొక అజెండాగా మార్చుకున్నారు. అదే తన జెండాగా చేసుకున్నారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పేరిట ఒక సేవా సంస్థను 1999లోనే ప్రారంభించారు మైనంపల్లి హనుమంతరావు. సంస్థ స్థాపించడానికి కొన్నేళ్ల ముందు నుంచే సామాజిక సేవ చేస్తున్నారాయన. దాన్ని విస్తృతం చేయడం కోసమే ఆర్గనైజేషన్ ను స్థాపించారు. ఓ సారి ఓ గ్రామానికి వెళ్తే అక్కడి ప్రజలు తాగునీటికి కట కట ఉండడంతో నరకయాతన పడ్డాన్ని చూశారు మైనంపల్లి.







tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



అది ఆయన్ను కదిపేసింది. వెంటనే ఒక వాటర్ ట్యాంకర్ కొని ఆ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మైనంపల్లి ఔదార్యంతో గొంతులు తడిసిన ప్రజలు చల్లగా ఉండు నాయనా అని మనఃపూర్వకంగా ఆశీర్వదించారు. చిన్నవాళ్లయితే చేతులెత్తి దండాలు పెట్టారు. అయితే తాను నిర్దేశించుకున్న విధినే తాను నిర్వర్తిస్తున్నాను తప్ప అదేమీ గొప్ప పని కాదని మైనంపల్లి వారితో వినయంగా అన్నారు. అయితే సువిశాల రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ ఒకరే సేవలు



చేయడం కుదిరే పని కాదు కదా. తాను చేసే సేవాకార్యక్రమాల గురించి తెలిస్తే..ఇతర ప్రాంతాల్లో కూడా ఇలా సేవలు చేయడానికి ముందుకు వచ్చేవారుంటారన్నది మైనంపల్లి నమ్మకం. దాంతోనే తన సేవలను విస్తృతం చేయడంతో పాటు దాన్ని ఇతరులకు తెలిసేలా చేస్తున్నారు.







నిజానికి ఆయనేం చేయడం లేదు.. ఆయన వల్ల లబ్ధి పొందిన గ్రామాల ప్రజలే మైనంపల్లి చేసిన సాయాల గురించి చెప్పేసరికి ఆ ప్రచారం ఊళ్లకు ఊళ్లు చుట్టేయడం మొదలైంది. ఒక్క వాటర్ ట్యాంకర్ తో మొదలైన భగీరథ యజ్ఞంలో ఆయన 30కి పైగా వాటర్ ట్యాంకర్లను కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చారు. ఇది ఇక్కడితో ఆగిపోయేది కాదు. ఇదొక నిరంతర ప్రక్రియ అంటారాయన. వాటర్ ట్యాంకర్లతో ఒక పక్క దాహం తీరుస్తూనే వందలాది గ్రామాల్లో వేలాదిగ బోర్లు వేయించారు. ఇది మామూలు సేవ కాదంటారు సామాజిక వేత్తలు.

# దానాలు చేయడంలో కర్ణుడికి వారసుడు

## ప్రజల తరపున పోరాడ్డంలో తిరుగులేని యోధుడు

చిన్న పాటి వేడి సెగ తగిలితే చాలు మైనం కరిగిపోతుంది.ఎదుటి మనిషికి చిన్నపాటి కష్టం వస్తే చాలు మైనంపల్లి గుండె కరిగిపోతుంది. సృష్టిలో ఎవ్వరూ కూడా అనాథగా ఉండకూడదంటా రాయన. కోట్లాది మంది మనుషులు ఉన్నప్పుడు ఎవ్వరైనా ఎందుకు అనాథగా ఉండాలన్నది ఆయన ప్రశ్న. నారోగ్యంతోనో..ప్రమాదాల కారణంగానో తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలకు దిక్కెవరు? వారు అనాథలేగా? మైనంపల్లి మాత్రం వారు అనాథలు కావడానికి వీల్లేదంటారు.





S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



అటువంటి వారిని ఆదుకోడానికి జనం ముందుకు రావాలంటారు. అలా సలహాలు ఇచ్చి ఊరుకోలేదు. తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లల పేరిట 25వేల రూపాయల చొప్పున ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తూ వచ్చారు. ఒకరూ ఇద్దరికి కాదు. తన దృష్టికి వచ్చిన ప్రతీ



చిన్నారులకూ ఇలా వేస్తూనే ముందుకు సాగుతున్నారు. దీన్నొక వ్యాపకంగా పెట్టుకున్నారాయన. అంతే కాదు తరచుగా హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వేలాది మందికి ఉచితంగా  వ్యాక్సీన్లు, మందులు అందిస్తూ వస్తున్నారు.





హెపటైటిస్ బి లోపం ఉన్నవారి కోసం ఆయన ఏకంగా  మూడు వేల మందికి వ్యాక్సిన్ వేయించారు. అందుకోసం ఒక్కో డోస్ పైనా రెండు వందల యాభై రూపాయలు తన సొంత నిధుల నుంచే ఖర్చు చేశారు. ఇతరత్రా ఆరోగ్య సమస్యలున్నవారికి ఆసుపత్రుల్లో  చికిత్సలూ చేయించారు. చదువు కొనలేని నిరుపేదలకు ఫీజులు కట్టి, పుస్తకాలు కొనిచ్చి వారిని చదువుల బాట నుండి తప్పిపోకుండా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.




# పుట్టింది కొరివి పల్లిలో ఉన్నత విద్య చదివింది అలబామాలో

మెదక్ జిల్లా కొరివి పల్లిలో కిషన్ రావు, సరోజినీ దంపతులకు 1966 జనవరి 10న జన్మించారు మైనంపల్లి హనుమంతరావు. చదువుల్లోనూ ఆటల్లోనూ కూడా ఛాంపియనే. ఒక్కసారి చదివితే మర్చిపోయే ప్రసక్తే ఉండదు. అంత ఏకాసంధాగ్రాహి అని ఆయనకు పాఠాలు చెప్పిన గురువులు అంటారు. చదువుకు ఎంత ప్రాధాన్యతను ఇచ్చారో..ఆటలకూ అంతే ప్రాధాన్యత నిచ్చారు. అందుకే చదువుల్లో మంచి మార్కులు సంపాదిస్తూనే.. క్రికెట్ లో ఓపెనర్ గా వచ్చి పరుగులపై పరుగులు సాధిస్తూ తాను ఆల్ రౌండర్ ని అని చాటుకున్నారు. స్కూల్ క్రికెట్ లో మైనంపల్లి హనుమంతరావు ఆటను చూసి సీనియర్ ఆటగాళ్లే ఆశ్చర్యపోయేవారు.









ఆయన రాజకీయాల్లోకి రాకుండా..క్రికెట్ పైనే దృష్టి పెడితే కచ్చితంగా ఇండియన్ క్రికెట్ టీంలో కీలక ఆటగాడిగా ఎదిగి ఉండేవారని ఆయనతో చదువుకున్న వారు అంటారు. ఉన్నత చదువుకోసం అమెరికాలోని అలబామా యూనివర్శిటీలో చేరారు. మంచి ప్రతిభ కనబరచి పట్టా పొందారు. చదివిన చదువు మంచి సంస్కారం నేర్పాలంటారాయన. సంస్కారం అంటే సమాజంపై గౌరవం ఉండడమే అంటారు. ప్రతీ మనిషి తన బాధ్యతను గుర్తెరిగి నడుచుకుంటే అదే చదివిన చదువుకు నిజమైన సార్థకత అంటారు మైనంపల్లి హనుమంతరావు.



tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

## సామాజిక సేవే అజెండాగా

# పొలిటికల్ ఎంట్రీ

### చట్టసభల్లో అడుగు పెట్టి నియోజక వర్గం అభివృద్ధికి కృఋదషి

సామాజిక సేవాకార్యక్రమాలతో మైనంపల్లి హనుమంతరావుకు మంచి పేరు వచ్చింది. మూడు జిల్లాల ప్రజలు ఆయన్ను అభిమానించేవారు. దీంతో రాజకీ య పార్టీల చూపూ మైనంపల్లిపై పడింది. ఈ క్రమంలోనే ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతోన్న మైనంపల్లి హనుమంతరావుకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం నుండి పిలు పు వచ్చింది. అలా 1998లో ఆయన రాజకీయ ఆరంగేట్రం చేశారు. పార్టీలో సుశిక్షితుడైన కార్యకర్తగా కొనసాగుతూ తనకు అప్పగించిన బాధ్యతలు నిర్వ ర్తిస్తూ ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చారు. ఇది ఆయన గ్రాఫ్ ను మరిం తగా పెంచింది. ఈ క్రమంలోనే 2008లో రామాయం పేట నియో జక వర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. అలా అసెంబ్లీలో అడుగు పెట్టారు.









మొదటి సారి ఎమ్మెల్యే అయిన తర్వాత తన నియోజక వర్గ అభివృద్ధికోసం ప్రభుత్వం నుండి నిధులు రాబట్టుకున్నారు. ప్రగతిలో తనదైన ముద్ర వేశారు. 2009 ఎన్నికల్లో ఆయన మెదక్ నియోజక వర్గం నుండి పోటీ చేసి ఘన విజయం సాధించారు. వరుసగా రెండో సారి చట్టసభలో అడుగు పెట్టారు. అయిదేళ్ల పాటు మెదక్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాను ప్రజల మనిషినని చాటుకుంటూ సాగారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in




# విజయం వస్తే పొంగిపోలేదు

# ఓడిపోతే కృంగిపోలేదు



రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014లో జరిగిన ఎన్నికల్లో బిజెపితో పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ మైనంపల్లి హనుమంతరావుకు టికెట్ ఇవ్వలేదు. మైనంపల్లికి జనంలో ఉన్న మంచి పేరును గమనించిన కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆయన కాంగ్రెస్ లో చేరారు. అయితే అక్కడా కొందరి కారణంగా ఆయనకు టికెట్ రాలేదు. అదే సమయంలో ఆయన అనుచరులు, కార్యకర్తల ఒత్తిడి మేరకు తెలంగాణా రాష్ట్ర సమితిలో చేరారు.





అప్పటికే
అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులను
ఖరారు చేసేసిన గులాబీ పార్టీ మైనంపల్లి
హనుమంతరావుకు చివరి నిముషంలో మల్కాజగిరి
లోక్ సభ స్థానం నుండి టికెట్ ఇచ్చింది. దేశంలోనే అతి
పెద్ద పార్లమెంటరీ నియోజక వర్గం అయిన మల్కాజగిరిలో
ఎవ్వరూ ఊహించని విధంగా మైనంపల్లి సత్తా చాటారు.
నిజానికి ఆయన మల్కాజగిరి అసెంబ్లీ నియోజక వర్గం
నుండి పోటీకి సన్నాహాలు చేసుకున్నారు. పార్టీ
మాత్రం లోక్ సభకు
టికెట్ ఇచ్చింది.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

నామినేషన్ వేయడానికి ఒకరోజు ముందే ఆ టికెట్ వచ్చింది. దీంతో ఆయన నియోజక వర్గం అంతా కలియ తిరిగి ప్రణాళికలు రూపొందించుకోడానికి సమయం లేకపోయింది. అంతటి అననుకూల పరిస్థితుల్లోనూ టిడిపి అభ్యర్థికి చుక్కలు చూపించారు మైనంపల్లి హనుమంతరావు. స్వల్ప తేడాతో మైనంపల్లి ఓటమి చెందారు. అయితే నిజానికి నైతిక విజయం మాత్రం మైనంపల్లిదేనని విశ్లేషకులు సైతం ప్రశంసించారు.










# మైనంపల్లి ముందు పుట్టి సాయం తర్వాత పుట్టింది



సాయం అన్న పదం వినపడగానే ముందుగా గుర్తుకు వచ్చేది మైనంపల్లి హనుమంతరావు పేరే. సేవాకార్యక్రమాలను అంతగా విస్తృతం చేశారాయన. సహాయాన్ని జీవన విధానంగా మార్చుకున్నారు. అదే ఆయన ఫిలాసఫీగా చేసుకున్నారు. దాన్ని ఏళ్ల తరబడి అనుసరిస్తూ ఉన్నారు. సహాయాలు చాలా మంది చేస్తారు. కానీ మైనంపల్లి మాత్రం దాన్నే వ్రతంలా చేస్తారు.







సామాజిక సేవాకార్యక్రమాలు
చేయడంలో ఆయనకు విసుగూ
విరామం అన్నవే ఉండవు. ఒక్క మెదక్
జిల్లాలోనే ఏకంగా అయిదువేల బోర్లు
వేయించారు మైనంపల్లి. అన్నీ కూడా
తన జేబులోంచే ఖర్చు చేశారు తప్ప
ఒక్క పైసా విరాళం
సేకరించలేదు..ప్రభుత్వాల
సాయమూ
అందుకోలేదు.











తల్లి దండ్రులు లేని చిన్నారుల
భవిత కోసం తన సొంత నిధుల్లోంచే
ఉదారంగా వేలాది రూపాయల చొప్పున
ఫిక్సెడ్ డిపాజిట్లు చేశారు. నాలుగు వేల
మందికి పైగా పిల్లలకు ఇప్పటి వరకు
ఇలా పాతిక వేల నుండి
యాభై వేల వరకు
డిపాజిట్ చేశారు.



# కర్కశ కరోనా రక్కసి కాల్చుకుతింటోన్న వేళ

# అభాగ్యులను ఆదుకున్న మైనంపల్లి హనుమంతన్న



మాయదారి కరోనా మహమ్మారి యావత్ ప్రపంచాన్ని కాల్చేసింది. దేశాలకు దేశాలు ఉక్కిరి బిక్కిరి అయ్యాయి. భారత దేశం వంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలు వణికాయి. ఆర్థిక మాంద్యం వేటాడింది. రెక్కాడితే కానీ డొక్కాడని బడుగు బలహీన వర్గాలకు ఉపాధి లేకుండా పోయింది. చేతిలో చిల్లిగవ్వలేదు. ఇంట్లో గుప్పెడు గింజలు లేవు. కడుపులో ఆకలి తప్ప ఏమీ లేదు. కళ్లల్లో కావల్సినన్ని కన్నీళ్లు మాత్రమే ఉన్నాయి.



ఇటువంటి దయనీయ స్థితిలో నిరుపేదల దుర్భర జీవితాలను చూసి చలించిపోయారు మైనంపల్లి హనుమంతరావు. ఇలాంటి కష్ట సమయంలోనే పేదలకు అండగా ఉండాలని డిసైడ్ అయ్యారు.

కరోనా ప్రభంజనం ఉన్న కాలమంతా పేదలకు నిత్యావసర సరుకులు, ఆహార పొట్లాలు అందించారు. ఈ విధంగా 5వేల మెట్రిక్ టన్నులకు పైగా ఆహారాన్ని అందించారు.





ఇక రక రకాల ఆరోగ్య సమస్యలతో సతమతమయ్యే వారికోసం అంబులెన్స్ లు అందించారు .కరోనా సమయంలో  పేదలకు అవసరమైన మాస్కులు, ఔషధాలు, శానిటైజర్లను సైతం పంచిపెట్టారు.







వైరస్ విస్తరించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా సోడియం హైడ్రో క్లోరైడ్ ను స్ప్రే చేయించారు. వీధుల్లో అటూ ఇటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.



## తనయుడూ.. తపనా

# ఒకే ఏడాది పుట్టాయి

**రెండూ కవలపిల్లల్లా సమాంతరంగా ఎదుగుతున్నాయి**





చుట్టూరా ఉన్న సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న తలంపు యుక్త వయసులోనే కలిగింది మైనంపల్లికి. తాను చేసే సేవాకార్యక్రమాలు వీలైనన్ని ఎక్కువ ప్రాంతాలకు విస్తరించడంతో పాటు పకడ్బందీగా అమలు కావాలని తపించారాయన. అందుకోసం ఒక సంస్థ ఉండాలనుకున్నారు. 1997లో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పేరిట ఓ సేవా సంస్థను స్థాపించారు. చిత్రం ఏంటంటే ఇదే 1997లోనే మైనంపల్లి, వాణి దంపతులకు రోహిత్ అను కుమారుడు పుట్టాడు. అంటే సేవా సంస్థకు..తన వారసుడికీ ఒకే ఏడాది జన్మనిచ్చారు మైనంపల్లి హనుమంతరావు.



అంతకన్నా విచిత్రం ఏంటంటే ఒకే ఏడాది పుట్టిన మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్..మైనంపల్లి రోహిత్ లు తమ సృష్టికర్త అయిన మైనంపల్లి హనుమంతరావు ఆశయాలు..ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడమే. మైడిసిన్ చదివి రెండు బంగారు పతకాలు సాధించిన మైనంపల్లి హనుమంతరావు అద్భుతమైన వైద్యుడు. ఇంతటి ఉన్నత విద్య చదివిన రోహిత్ కూడా సామాజిక సేవ అంటే తపిస్తారు. అందుకే ఆయనకు లోకం పోకడ అర్థం చేసుకునే వయసు వచ్చేసరికి తన కుమారుణ్నే తన సేవా సంస్థకు అధిపతిగా నియమించి బాధ్యతలు అప్పగించారు హనుమంతరావు.




ఆ బాధ్యతను తన తండ్రి అంచనాలకు మించి అద్భుతంగా ముందుకు తీసుకెళ్తున్నారు మైనంపల్లి రోహిత్.



# తిరుగులేని వాలంటీర్లు,,,

# బలమైన నెట్ వర్క్

## సేవాకార్యక్రమాల అమలులో ఎం.ఎస్.ఎస్.ఓ. అద్భుతం

సేవాకార్యక్రమాల అమలు కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ను నెలకొల్పిన మైనంపల్లి హనుమంతరావు దాన్ని ఆషామాషీగా నడపలేదు. వివిధ ప్రాంతాల ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి అవసరాలు గమనిస్తూ సేవాకార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయడం కోసం లెక్కకుమించిన వాలంటీర్లను నియమించుకున్నారు.







ఫలానా చోట ఫలానా సమస్య ఉందని తెలవడం ఆలస్యం మిగతా టీం అక్కడ వాలిపోయి అనతికాలంలోనే ఆ సమస్యను పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు. జీవితాంతం పెంచి పెద్ద చేసిన అమ్మానాన్నలను గాలికి వదిలేసే ప్రబు ద్ధులు చాలా మంది తయారవుతున్నారు. ఇలా పిల్లలు చూడని వృద్ధులను..తమను ఆదరించే బంధువులు లేని సీనియర్ సిటిజన్లనూ మైనంపల్లి హనుమంతరావు ఆదుకుంటున్నారు.









వారు సగర్వంగా బతికేలా మౌలిక సదుపాయాల కల్పిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. సమాజంలో పెద్దలు సంతోషంగా ఉంటేనే తర్వాతి తరం ప్రగతి పథంలో పయనిస్తుందంటారు

మైనంపల్లి . వృద్ధులు కంటతడి పెడితే ఆ రాజ్యం సంక్షోభంలో కూరుకుపోతుందని ...అనాథలైన తల్లి దండ్రుల ఉసురు ఏ వ్యవస్థకీ మంచిది కాదని ఆయనంటారు.

# ఏ పార్టీలో ఉన్నా నాయకత్వానికి విధేయుడే




ఏ రాజకీయ నాయకుడు అయినా తనని నమ్ముకుని తనతో పాటు అడుగులు వే స్తోన్న అనుచరులు, కార్యకర్త లను కనిపెట్టుకుని ఉండాలి. రాజకీ యంగా ఏ నిర్ణయం తీసుకున్నా అనుచరులు , కార్యకర్తలతో పాటు ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేయాలి. అదే నిజమైన ప్రజాస్వామ్యం. ఈ విషయంలో మైనంపల్లి హనుమంతరావు తిరుగులేని ప్రజాస్వామిక వాది. పదవులకోసం ఆయన ఏ నాడూ వెంపర్లాడలేదు. పద వులే ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయి. రాజకీయాల్లో అడుగు పెట్టాలనుకున్నప్పుడు ఆయన తెలుగుదేశంలో చేరారు.





రాష్ట్ర విభజన సమయంలో తన అనుచరులు, కార్యకర్తల అభిమతానికి అనుగుణంగా కాంగ్రెస్ లో చేరారు. అక్కడ అనివార్య పరిస్థితులు ఎదురు కావడంతో పాటు తెలంగాణా సాధించిన ఉద్యమ పార్టీ బి.ఆర్.ఎస్. నాయకత్వం పిలవడంతో బి.ఆర్.ఎస్.లో చేరారు. ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ నాయకత్వానికి విధేయతతోనే మెలిగారు మైనంపల్లి హనుమంతరావు. టికెట్ ఇవ్వలేదని నాయకత్వాలపై విమర్శలు చేయలేదు. పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ముందుకు తీసుకెళ్లారు. విజయవంతంగా వాటిని అమలు చేసి చూపించారు.

ఈ క్రమంలోనే 2023 ఎన్నికల్లో ఆయన తనయుడితో కలిసి కాంగ్రెస్ లో చేరారు. తనయుడు రోహిత్ మెదక్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి విజయం సాధించారు. మెదక్ లో తన రాజకీయ వారసుని గెలిపించి తీరతానని శపథం చేసిన మైనంపల్లి హనుమంతరావు దాన్ని సాధించి సత్తా చాటారు. తన సేవాకార్యక్రమాలకే కాదు..తన విలువలు కలిగిన రాజకీయాలకూ రోహిత్ ను వారసుడిగా ప్రజలకోసం పనిచేసేలా తీర్చిదిద్దారు మైనంపల్లి హనుమంతరావు.





మైనంపల్లి హనుమంతరావు తన యుక్త వయసు నుంచి సామాజిక సేవాకార్యక్రమాలకు ఏ విధంగా అయితే అంకితం అయ్యారో..సరిగ్గా ఆయన తనయుడు రోహిత్ కూడా తన చదువు పూర్తి చేసుకున్న మరుక్షణం నుంచే ప్రజాసేవకు అంకితం అయ్యారు. ఒక తరం నుంచి మరో తరానికి విలువలు బదలీ కావడం అంటే ఇదే అంటారు మేథావులు. నమ్మిన సిద్ధాంతం కోసం మైనంపల్లి హనుమంతరావు రాజీలేని పోరాటాలతో ముందుకు సాగారు. ఇపుడా






పోరాటాలను ఆయన తనయుడు రోహిత్ మరింత ముందుకు తీసుకెళ్లాలని నిశ్చయించుకున్నారు. ఇందుకోసం



తనయునికి తండ్రే మార్గనిర్దేశనం చేస్తున్నారు. తండ్రిని మించిన తనయుడిగా రోహిత్ ఎదగాలని ఆకాంక్షిద్దాం.

# కర్ణుడికి కజిన్ బ్రదర్








మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం

చరిత్ర

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

SANDESH PLUS



అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405